తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
12 సెప్టెంబర్ 2025
పేజీలు : 10
Follow :

# ఇంటిగ్రేటెడ్ కోర్టుకు శంకుస్థాపన చేస్తాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**81 కోట్లతో నిర్మించనున్న కోర్టు భవనానికి భూమి పూజ కోసం సిఎం ను ఆహ్వానిస్తాం**

**35 లక్షలతో ముడా నిధులతో నిర్మించనున్న పార్కింగ్ షెడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన**

**విద్యా నిధి ద్వారా లైబ్రరీ, రీడింగ్ రూం మరియు కంప్యూటర్లు ఏర్పాటు**

**విద్యా నిధికి 5 లక్షల రూపాయలు ప్రకటించిన సీనియర్ న్యాయవాది ప్రతాప్ కుమార్**

**న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ**



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** జిల్లాలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ కోర్టు భవనానికి శంకుస్థాపన చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో 35 లక్షలతో నిర్మించనున్న పార్కింగ్ షెడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కోర్టు భవనానికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. విజన్ 2047 తో పనిచేస్తున్నామని, రానున్న 20 సంవత్సరాల కాలంలో నగరంలో కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం తో పాటు, నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాల కాలం మన మహబూబ్ నగర్ పూర్తిగా అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. మహబూబ్ నగర్‌ను ప్రధానంగా ఎడ్యుకేషనల్ హబ్‌గా, మెడికల్ హబ్‌గా, ట్రాన్స్ పోర్ట్ హబ్‌గా అభివృద్ధి చేయుటకు తాను కృషి చేస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత మూడు ఇంజనీరింగ్ కళాశాలలను మహబూబ్ నగర్ కు తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అందులో ఒకటి ఐఐఐటి కళాశాల అన్నారు.

రాబోయే 10 సంవత్సరాల కాలంలో సుమారు 10 వేల మంది ఇంజనీర్లను కేవలం మన జిల్లా నుంచి ఇంజనీరింగ్ పట్టా పొందుతారని గుర్తు చేశారు. అందుకే ఎక్కడైన కొత్తగా కంపెనీలు ఏర్పాటు చేస్తున్నా ముందుగా మహబూబ్ నగర్ చుట్టుపక్కల కంపెనీలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నామని తద్వారా, మన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి అనేది ఒకటి రెండు సంవత్సరాలలోనే సాధ్యం కాదని, కనీ సం పది సంవత్సరాల సమయం పట్టుతుం దన్నారు. రాబోయే రోజుల్లో మన మహబూబ్ నగర్‌కు అగ్రికల్చర్, ఫార్మసీ, అదనంగా మరొక్కటి పాలిటెక్నిక్ కళాశాలను కూడా తెచ్చి ఇక్కడ పుట్టిన పిల్లలు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన అవసరం లేకుండా ఇక్కడనే చదువుకొనే విధంగా ఇంకా అధు నాతన కోర్సులు, కాలేజ్‌లను తెస్తామన్నారు. కోర్టు ఆవరణలో విద్యా నిధి ద్వారా డిజిటల్ లైబ్రరీ ఏర్పా టు చేయడానికి కంప్యూటర్లు అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యువ న్యాయవాదుల కోసం, మహిళా న్యాయవాదుల కోసం రీడింగ్ రూం ఏర్పాటు చేస్తామని చెప్పారు. సీనియర్ న్యాయవాది ప్రతాప్ కుమార్ విద్యా నిధికి తాను 5 లక్షల రూపాయలు విరాళం ఇస్తానని ఆ డబ్బును కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిజిటల్ లైబ్రరీ కోసం వినియోగించాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రతాప్ కుమార్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతాప్ కుమార్ లాగా అందరూ కూడా విద్యా నిధికి సహకరించాలని సూచించారు. అనంతరం జిల్లా న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ము డా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రావు, సుద ర్శన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కుర్మయ్య, ఇసి సభ్యులు ఇలియాజ్, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అటవీ శాఖ అధికారులు, సిబ్బంది త్యాగాలు మరువలేనివి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** అడవులు,వన్య ప్రాణుల సంరక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులు, సిబ్బంది త్యాగాలు మరువలేనివి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలో డిఎఫ్ఓ కార్యాల య ఆవరణలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్స వం నిర్వహించారు. కార్యాలయం ఆవరణంలో అటవీ అమరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి విధి నిర్వహణలో అమరవీరులైన అటవీ సిబ్బం దికి నివాళులర్పించారు. అటవీ శాఖ అధి కారు లు, సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏడాది సెప్టెంబర్ 11న దేశవ్యాప్తంగా అటవీ అమం వీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అటవీ అమరుల స్తూపం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అటవీ సంపద రక్షణ లో ప్రా ణాలు కోల్పోయిన అటవీ అమరులను స్మరిం చుకొని ప్రతి ఒక్కరు పర్యావరణ రక్షణకు పాటు పడాలని అన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్త దాతలకు కలెక్టర్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి, డి.ఎఫ్.ఓ సత్య నారా యణ, ఫ్లయింగ్ స్క్వాడ్ డి.ఎఫ్.ఓ గణేష్, డి.పి. ఆర్.ఓ శ్రీనివాస్,రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ ఆర్థిక ప్రగతికి బ్యాంకులే కీలకం

**ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు సమయానికి రుణాలు ఇవ్వాలి**

**రుణ పంపిణీ లక్ష్యాలు శాతం వంద సాధించాలి**

**రైతులకు ఎక్కువగా వ్యవసాయ లోన్లను ఇవ్వాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశాన్ని అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకు నియంత్రణ అధికారులు, *మిగతా 2లో..*

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**- ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)** మహిళల రక్షణే షీ టీం ప్రధాన లక్ష్యం అని నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా *మిగతా 4లో..*

# సర్కారు వైద్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** సర్కారు దవాఖానాల్లో అందించే వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. అన్ని వసతి సౌకర్యాలతో పాటు, వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుందన్నారు. కోస్గి పట్టణం లోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని క్యాజువాలిటీ, రక్త పరీక్షల గది, మెయిల్, ఫిమేల్, చిన్నపిల్లల వార్డులతో పాటు రక్త పరీక్షల గది, ఎక్స్ రే, ల్యాబ్ గదులను ఆమె పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లా డి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు .ఎవరెవరు ఏ రుగ్మతతో వచ్చారని వాకబు చేశారు. అనంతరం ఆస్ప త్రిలోని వైద్య బృందంతో ఆస్పత్రి ప్రగతి, పనితీరుపై సమీక్ష జరిపారు.




ఆస్పత్రికి సంబంధించిన ప్రగతి నివే దికను, పలు రిజిస్టర్లను పరి శీలించారు. ఆస్పత్రి క్యాడర్ స్ట్రెంత్, ఖాళీల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**మద్దూరు సీహెచ్‌సీ పరిశీలన**

మద్దూరు కమిటీ ఆరోగ్య కేంద్రంలో ఎక్స్ రే సేవలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ *మిగతా 4లో..*

## యువకుడిపై పోక్సో కేసు నమోదు

**ఉర్కొండ సెప్టెంబర్ 11, (జనం సాక్షి)**
ఫోక్సో కేసు నమోదైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కృష్ణదేవ తెలిపిన ప్రకారం మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన యువకుడు శివప్రసాద్( 19) అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక (17)ను వేధింపులకు గురి చేస్తున్నాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. యువకుడి పై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు.

## కాళోజీపై కాలేజీ స్థాయి కవిత్వ పోటీ

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**
దేశమంతా ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం ఆవరించియున్న వేళ కాళోజీ 112 వ జయంతి సందర్భంగా కాళోజి పై కాలేజీ స్థాయి కవిత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు పాలమూరు అధ్యయన వేదిక గద్వాల జిల్లా కన్వీనర్ ఎండి. ఇక్బాల్ బాషా, కో కన్వీనర్ ధరణి హనుమంతు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇంటర్,డిగ్రీ, పీజీ విద్యార్థులు కాళోజీ జీవితం పై తాము రాసిన కవితలను సెప్టెంబర్ 20 లోగా తమ కళాశాల తెలుగు ఉపన్యాసకులకు అందించాలనీ, ఉత్తమమైన కవితలకు ప్రశంసా పత్రం లభిస్తుందనీ, మిగతా వివరాలకు 9440775732 కాల్ చేసి తెలుసుకోవచ్చని వారు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశాం

**- ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య**



**ఉర్కొండ సెప్టెంబర్ 11, (జనం సాక్షి)**
ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన అందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేశామని ఎంపీడీవో కృష్ణయ్య తెలి పారు. ఎన్నికల ఏర్పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై " జనం సాక్షి 'సాక్షి ఇంటర్వ్యూ లో తెలిపారు. ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తయిందా? మండ లంలోని 16 పంచాయితీలు,6 ప్రాదేశిక స్థా నాలు ఒకటి జిల్లా ప్రాదేశిక స్థానం ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశాము అన్నారు. మండలంలో ఉపాధి హామీ పథకం కింద పనులు వేగవంతంగా జరుగుతున్నాయ ని, ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యానికి చేరుకున్నా మని, 100% పనులు పూర్తి చేశామన్నారు.

## ఉపాధ్యాయులకు స్వాగత సన్మానం



**కృష్ణ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణలో ఇంగ్లీష్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల నుండి నూతనంగా ఆంగ్ల ఉపాధ్యాయులుగా పదోన్నతి పొందిన 6 మంది ఉపాధ్యా యులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చంద్రశేఖర్‌కు ప్రత్యేక సన్మానించారు. స్కూల్ కాంప్లెక్స్ తరపున మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, సిఆర్పి అమీన్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్ ప్రేరణనాత్మక సందేశం అందించి, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నేర్చుకునే తపనను పెంపొందించడానికి కృషి చేయాలని సూచిం చారు. అలాగే స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ పలు సూచనలు అందించి, నాణ్యమైన బోధనతో పాటు ఆవిష్కరణాత్మక పద్ధతులను అనుసరిం చాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులు గురుపాదయ్య, ప్రహ్లాద్, విజయశ్రీ, సువాసిని, రాంగోపాల్, నరేందర్, అశోక్, మీరా కులకర్ణి, బాలరాజు, బలరాం, రఘు, మీరా, బిందు రాణి, తదితరులు, పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- మక్తల్ సిఐ రామ్ లాల్**



**మక్తల్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** మక్తల్ సర్కిల్ పరిధిలో చాలా కాలంగా కోర్టులో పెండిగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మక్తల్ సీఐ రామ్ లాల్ ఒక ప్రకటనలో ప్రజలకు తెలిపారు. ఈ నెల 13వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో నారాయణపేట కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు సద్వినియోగించుకోని పరిష్కరించుకోవాలని సిఐ తెలిపారు.

# స్వచ్ఛమైన గాలి - ఆరోగ్యకరమైన జీవితం

**స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశంపై అవగాహన**




**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 11(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 6వ అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశంపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ ఆధ్వర్యంలో గురువాం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వాహనాల వలన, ఇంటి నుండి వెలువడే చెత్తను మరియు పంట వ్యర్థాలను కాల్చడం తదితర చర్యల ద్వారా కార్బన్ మోనాక్సైడ్ ఇలాంటి ఉద్గారాలు వెలవడం ద్వారా వాయు కాలుష్యం ఏర్పడుతుంది. కలుషిత మైన గాలి దీర్ఘ కాలికంగా పీల్చుకోవడం ద్వారా ఊపిరితిత్తులపై తీవ్రమైన ప్రభావం చూపుతోం దని, ఆస్తమా, బ్రాంకైటిస్, సి ఓ పి డి, ఎంపిసీమా దగ్గర శ్వాసకోశ వ్యాధులకు గురవుతారని వాయు కాలుష్యాన్ని నివారించాలని, క్షేత్రస్థాయిలో విస్తృతమైన అవగాహన కార్యక్రమం నిర్వహిం చాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వాయు కాలుష్యం నివారించడానికి ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు పెంచడం, వ్యక్తిగత వాహనాలను తగ్గించి ప్రజా రవాణాను వినియోగించుకోవడం, విద్యుత్ వాహనాలను విని యోగించడం, సోలార్ ఎనర్జీని వినియోగించాలి అని డిఎంహెచ్ఓ డాక్టర్ రవికుమార్ తెలియజే శారు. డిప్యూటీ డి ఎంహెచ్‌వో డాక్టర్ వెంకట దాస్, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణ మోహన్, వైద్యాధికారి డాక్టర్ వాణి, డాక్టర్ నీరజ్, డిప్యూటీ జిల్లా మాస్ మీడియా అధికారి రాజ గోపాల చారి, డిపిఓ రేనయ్య, ఎన్‌సి డి కోఆర్డినే టర్లు విజయ్, మల్లేష్, ఎంఎల్‌హెచ్‌పి లు, ఎపిఓ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీచర్‌ను నియమించిన మంత్రికి కృతజ్ఞతలు



**కృష్ణ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**
కృష్ణ మండల హిందూపూర్ గ్రామ, ఉర్దూ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించిన రాష్ట్ర మత్స్య ,పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖా మంత్రి వాకిటి శ్రీహరికి మైనార్టీలు కృతజ్ఞతలు తెలిపారు. గత 10 సంవత్సరాలుగా టీచర్ లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుండడం చూసి మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెల్లారు. వెంటనే మంత్రి స్పందించి ఎస్‌జిటి పోస్ట్ భర్తీ చేసెల సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వ డంతో పాఠ శాలకు టీచర్‌ను నియమిం చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు అన్వర్, సుదర్శన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, మంజూర్, సిరాజ్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ ఆర్థిక ప్రగతికి బ్యాంకులే కీలకం



విధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. డిసిసి, డి.ఎల్.ఆర్.సి (బ్యాంకర్ల) సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అర్హులైన లబ్ధిదారులకు అనేక సంక్షేమ పథకాల కింద రుణాలను మం జూరు చేస్తు న్నాయని, ఆ రుణాలు నిజమైన అర్హులకు చేరేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం నుంచి వారికి రుణాలు అందించే వరకు బ్యాంకు అధికారులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిం చాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాల కింద లబ్ధిదా రులకు రుణాలు అందించడం అత్యంత అవ సరమని, అలా చేస్తే మాత్రమే సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి సాధ్య మవు తుందని వివరించారు. లబ్ధిదారుల దరఖాస్తు లను ఆలస్యం చేయకుండా పరిశీలించి, అర్హత ఉన్నవారికి వెంటనే రుణాలు మంజూ రు చేయాలని సూచించారు. మహిళా శక్తి సంఘాలకు, దివ్యాంగులు కలిగిన గ్రూపులకు తక్షణ రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన లబ్ధిదా రులకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని బ్యాంకులు రుణాలు అందించాల న్నారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్ర శేఖర్, ఆర్బీఐ దీపోజిట్ బోర్వా, నాబార్డ్ ఏజీ ఎం మనోహర్ రెడ్డి, ఎస్బీఐ ఆర్ యం సునీ త, యూబిఐ ఏజీఎం మురళీకృష్ణ, టిజిబి ఆర్ ఎం వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**
జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని మండలాల,మున్సిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకుని,తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు నిర్మాణపు పనులను పూర్తి చేసుకునేలా సంబంధిత అధికారులు అన్ని సహాయ సహకారాలను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా రాష్ట్రస్థాయిలో గత వారం 20వ స్థానంలో ఉండగా,ఇప్పుడు 15వ స్థానానికి ఎదిగిన విశేష పురోగతిని కలెక్టర్ గుర్తించారు. కృషి చేసిన అధికారులను అభినందిస్తూ, భవిష్యత్తులో సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గద్వాల మున్సిపాలిటీలో కొత్తగా 141 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, డిపిఓ నాగేంద్రం, హౌసింగ్ పీ.డి శ్రీనివాస్ రావు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీఓలు,ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# అరుణమ్మ కృషితో అందరి కల సాకారం

- కృష్ణ రైల్వే స్టేషన్‌లో మూడు రైళ్ల స్టాప్ ప్రారంభం
- ప్రధాని, ఎంపి చిత్ర పటాలకు క్షీరాభిషేం

**కృష్ణ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**
కరోనా కాలం నుంచి కృష్ణ రైల్వే స్టేషన్ లో రద్దు చేసిన మూడు రైళ్ల స్టాప్ లను రైల్వే అధికారులు పున ప్రారంభించారు. పాలమూరు ఎంపి డికే అరుణ కృషితో ప్రయాణికుల అందరి కల సాకారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 2019 నుంచి కృష్ణ రైల్వే స్టేషన్‌లో ఇప్పటి వరకు స్టాప్ ఉన్న 11014 కోయంబత్తూర్- లోకమాన్య తిలక్ రైలు, 22159 ముంబై -,చెన్నై రైలు,22160 చెన్నై బిముంబై రైళ్ళ స్టాప్ లను రైల్వే అధికారులు రద్దు చేశారు.దాంతో ఈ ప్రాంత ప్రజలు ఆయా రూట్లలో ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైళ్ళ స్టాప్‌లను పునరుద్ధరించాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు అమర్ కుమార్ దీక్షిత్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అనేక ఆందోళన కార్యక్రమాలు కేంద్ర మంత్రులకు అధికారులకు వినతులు సమర్పించారు. అయినా ఫలితం లేకపోయింది.

పాలమూరు ఎంపిగా డికే. రుణ గెలుపొందాక బిజెపి నాయ కులు వినతి పత్రాలు సమర్పించారు. స్పందించిన ఎంపి.డి కే అరుణ రైల్వే మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి రద్దు అయిన రైళ్ల స్టాప్ లను పునరుద్ధరింప చేయడానికి కృషి చేశారు. దాంతో గురువారం కృష్ణ రైల్వే స్టేషన్ లో బిజెపి ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నరసప్ప ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, అఖిలపక్ష




నాయకులు, సంబరాలు జరుపుకుంటు ప్రధాన నరేంద్ర మోడీ, ఎంపి డికె. అరుణ చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జెనరల్ మేనేజర్ కి ధన్యవాద తీర్మానం కాపీ లెటర్ ను స్టేషన్ మాస్టర్కు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరకుమార్ దీక్షిత్, బిజెపి ఉమ్మడి జిల్లా అద్యక్షుడు నల్లే నరసప్ప, జిల్లా నాయకులు బలరాం రెడ్డి,మాజీ అధ్యక్షులు జయనంద్ రెడ్డి, మాజీ నియోజకవర్గం కన్వీనర్ కర్నే స్వామి మాజీ వైస్ ఎంపీపీ ఆర్ వెంకటేష్, జిల్లా నాయకులు వాకిటి మల్లేష్, ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, కే తిమ్మప్ప,మక్తల్ అధ్యక్షులు ప్రతాపరెడ్డ్, మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, మాజీ సర్పంచ్ మహాదేవప్ప, బిఆర్ ఎస్ నాయకులు బర్మాన్పోళ్ల సురేష్, శంకర్ నాయక్, మలరెడ్డి గౌడ, డీకే కిష్టప్ప, బి శంక్రప్ప, లక్ష్మి సింగ్, లోకపల్లి హన్మంతు,శంకరయ్య శెట్టి, మండల్ నాయకులు గంప వెంకటప్ప, కురుమూర్తి మర్రెప్ప ఆంజప్ప గౌడ్, తిమ్మప్ప,వర్కూర్ ఉషానోళ్ల వెంకటప్ప, శ్రీను, కేశవరెడ్డి, ఐనపూర్ బస్వరాజ్, మంజునాథ్ స్వామి, నర్సింహా,ఉమ్మడి మండలం అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :**
ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ నగరం లోని పాత మోతినగర్ లో గల హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నూతనంగా 10 లక్షల రూపాయల ముడా నిధులతో నిర్మిస్తున్న దేవాలయ షెడ్, ప్రహారి గోడ నిర్మాణపు పనులకు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం హను మాన్ దేవాల యంలోని మూల విరాట్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చెప్పారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, పట్టణ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, నాగరాజు , శ్రీకాంత్ , రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిసాయం



**రాజాపూర్, సెప్టెంబర్ 11(జనంసాక్షి) :** మండలకేంద్రనికి చెందిన బోయ చెంద్రయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ముది రెడ్డి పల్లి గ్రామానికి చెందిన నాగమ్మ అనారోగ్యంతో మరణిం చారు. వీరి ఇరువురి మృతికి బిఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. మాజీ ఎంపీపీ హన్మగల్ల నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రచమల్ల యాదగిరి, బోయ దస్తగిరి, నజీమ్, కొంగల్ల శ్రీను, బోయ కుర్మయ్య, బోయ రాము గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుతరమైన బాధ్యత మీదే : ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :**
అడవుల సంరక్షణలో గురుతరమైన బాధ్యత అటవీశాఖ అధికారుల పైననే ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్స వాన్ని పురస్కరిం చుకుని, జిల్లా ఫారెస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అడవులను సంరక్షణ చేయడంలో విధినిర్వహణలో ఎందరో ప్రాణాలు కోల్పోతు న్నారని చెప్పారు. తమ ప్రాణాలను అడ్డుపెట్టి అడవులను కాపాడుకోవడానికి అటవీశాఖ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయం చెప్పారు. అడవులు కాపాడుకుంటేనే వర్షాలు బాగా కురిసి, రైతులు సం తోషంగా ఉంటారని చెప్పారు. అటవీశాఖ అధికారుల చేతనే టూరిజం శాఖ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇకో టూరిజంను ప్రచారం చేయడంలో మీ పాత్ర గొప్పదని అన్నారు. మన మహబూబ్ నగర్ లో విస్తారమైన అడవులు ఉన్నాయని, ఇప్పుడు చిరుతలు కూడా బాగా పెరిగి జనావాసాలకు వస్తున్నాయని చెప్పారు. వన్యప్రాణులను రక్షించు కుంటూ, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా సమతుల్యత తోటి పనిచేస్తూ మీ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఎఫ్ఓ సత్యనారాయణ, ఎఫ్ డి ఓ గణేష్, ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ హై, కమాలుద్దీన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మహిళ అనుమానాస్పద మృతి

**ఉర్కొండ సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**
మహిళ అనుమానస్పద మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలోని రేవెల్లి గ్రామ శివారులో ఒక పాడుబడ్డ బావిలో మహిళ శవమై కనిపించింది. ఇది చూసిన స్థానిక రైతులు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. కల్వకుర్తి సీఐ నాగార్జున, స్థానిక ఎస్సై కృష్ణదేవ సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసు బృందం స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటికి తీయడం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం మృతురాలు గ్రామానికి చెందిన భవాని ( 26) గా గుర్తించారు. మృతురాలు గత 18 నెలల నుండి భర్తతో విడాకులు తీసుకుని గ్రామంలోనే తల్లిదండ్రులతో ఉంటుందని తెలిపారు. శివాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ఆసుపత్రికి తరలించారు. మృతిపై పలు అనుమానాలు ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలియ చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు.

# అంగన్వాడీలకు 49 టాబ్లెట్లు,బ్లూటూత్ స్పీకర్ల పంపిణీ

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**
అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు 49 ట్యాబ్లు,బ్లూటూత్ స్పీకర్లు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు గట్టు మండలములో అభివృద్ధి కార్యక్రమాలపై ఎల్‌టిఐ మైండ్‌ట్రీ సంస్థ సహకారంతో నడుస్తున్న శిక్షణ ఫౌండేషన్,భవిష్య భారత్,నేషనల్ అగ్రో ఫౌండేషన్ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గట్టు మండల అభివృద్ధిలో ఎల్‌టిఐ మైండ్‌ట్రీ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు.



నీతి అయోగ్ సూచించిన 39 అంశాలపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. గట్టు అంగన్వాడీ కేంద్రాల్లో 7 సూచికలలో నమోదు శాతం తక్కువగా ఉన్నందున వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. భవిష్య భారత్ ప్రతినిధులు మాట్లాడుతూ సమగ్ర గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్ట్ కింద అంగన్వాడీ అభివృద్ధి,చెక్‌డ్యామ్‌లు,సహజ వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల ద్వారా ఉత్పత్తి యూనిట్లు, స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేషనల్ అగ్రో ఫౌండేషన్ ప్రతినిధులు మా ట్లాడుతూ వ్యవసాయ ఆధారిత కార్యక్రమాలు, చెక్‌డ్యామ్‌లు, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద,గట్టు అంగన్వాడీ సూపర్వైజర్ సంధ్య రాణి,నీతి అయోగ్ కోఆర్డినేటర్ అఫ్జల్, నేషనల్ అగ్రో ఫౌండేషన్ సభ్యులు రమేశ్,విజయ్, రంగస్వామి, భవిష్య భారత్ సభ్యులు రాజశేఖర్, వినయ్,శిక్షణ ఫౌండేషన్ సభ్యులు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నింది తులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.నేరుగా సంప్రదించలేని వారు షి టీమ్ 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాల ను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అత్యవ సర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వా లని తెలిపారు.

## సర్కారు వైద్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలి

సిక్తా పట్నాయక్ ఆదేశిం చారు. గురువారం మద్దూరు సీహెచ్‌సీను ఆమె తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెం ట్ల వివరా లను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డు, జనరల్ వార్డ్‌ను పరిశీలించారు. ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. ఇంకా ఏవైనా రిక్వైర్మెంట్స్ ఉంటే ప్రతిపాదన సిద్ధం చేసి పూర్తి నివేదికను తయారు చేసుకోవాలని సూచించారు.

## రాజీమార్గమే రాజమార్గం : సీఐ

**ఉర్కొండ సెప్టెంబర్ 11, (జనం సాక్షి) :** జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి సిఐ నాగార్జున అన్నారు. ఈనెల 13న కల్వకుర్తి సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని రాజీమార్గమే రాజ మార్గమని సీఐ నాగార్జున తెలిపారు. రాజీ పడదగిన కేసుల్లో ఉన్నవారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని సూచించారు. లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కారం అయ్యేటట్లు చూడాలని సీఐ తెలిపారు.

## వరద ప్రాంతాల్లో.. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



**వనపర్తి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** వనపర్తి పట్టణంలో కురిసిన కుండపోత వర్షానికి గురైన ప్రాంతాలను మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ సందర్శించారు. వరదతో ముంపుకు గురైన రాజీవ్ గృహ కలప, ఎస్.సి,ఎస్.టి వసతి గృహాలు, జంగిడిపురం, భగీరథ కాలనీ, వెంగల్ రావు కాలనీ తదితర లోతట్టు ప్రాంతాల్లో గురువారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. వరద నుండి అప్రమత్తంగా ఉండాలని ప్రజలను, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మర్రికుంట చెరువు అలుగు పారడం, పీర్లగుట్ట నుంచి వచ్చిన వరదలతో రాజీవ్ గృహ కల్పలో మోకాళ్ళ వరకు నీళ్లు చేరడంతో ప్రజలను అప్రమత్తం చేరుతున్నదన అన్నారు. మిగతా ప్రాంతాలంలో నిలిచిన నీటిని మున్సిపల్ సిబ్బందితో పక్కకు పంపే ఏర్పాట్లు సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. అతిభారీ వర్షాలు ఉండడం వల్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## మొకురాల స్వర్ణలతకు డాక్టరేట్



**పెద్ద కొత్తపల్లి/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చంద్రకల్ గ్రామానికి చెందిన మొకురాల రామేశ్వర శర్మ, సరోజ దంపతుల చిన్న కుమార్తె స్వర్ణలత డాక్టరేట్ అందుకున్నారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ డిగ్రీ కాలేజీలో అధ్యాపకురాలిగా స్వర్ణలత పనిచేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా పెబ్బేరుకు చెందిన ప్రముఖ కథా రచయిత వల్లపురెడ్డి బుచ్చారెడ్డి సాహిత్యంపై చేసిన పరిశోధనకు గానూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రొఫెసర్ ఎన్.రజినీ పర్యవేక్షణలో 'వల్లపురెడ్డి బుచ్చారెడ్డి జీవితం, సాహిత్యం' అనే అంశంపై స్వర్ణలత పరిశోధన జరిపారు. త్వరలో జరగనున్న స్నాతకోత్సవంలో గవర్నర్ చేతులమీదుగా స్వర్ణలత డాక్టరేట్ పట్టా అందుకోనున్నారు.

## ఘనంగా బండి వేణు జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్ జన్మదిన వేడుకలు గురువారం నారాయణపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు బండి వేణు గోపాల్‌తో కేక్ కట్ చేయించి శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, పెరపళ్ళ, జాజాపూర్, యువజన కాంగ్రెస్ నాయకులు 14 వ వార్డు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిపిఓలకు నియామక పత్రాల అందజేత



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**
రెవెన్యూ శాఖలో ఎంపికైన గ్రామ పాలనాధికారులకు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ నియామక పత్రాలను అందజేశారు. గురువారం ఐడిఓసి కలెక్టర్ చాంబర్ నందు గ్రామ పాలనాధికారుల నియామక పత్రాలు కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీవోల నియామకాలను చేపట్టినట్లు తెలిపారు.భూ సంబ ంధిత విధి నిర్వహణలో పారదర్శకతతో, నిబద్ధతతో న్యాయబద్ధంగా పని చేయాలని గ్రామ పరిపాలన అధికా రులకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు,సర్వే నంబర్లు, చెరువులు, కుంటలు,శిఖం భూములు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పర్యవేక్షణ.. తదితర ప్రభుత్వ పరిపాలన వ్యవహారాలన్నీ సమర్థవంతంగా పర్యవేక్షిం చాలన్నారు. గ్రామీణస్థాయిలో అన్ని ధ్రువీకరణపత్రాల విచారణ సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు ఎంపికలో నిష్పక్షపాతంగా, సమర్థవం తంగా వ్యవహరించడమే కాక, గ్రామస్థాయిలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయకర్తలుగా కూడా జీపీవోలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఎ.ఓ. భూపాల్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

**- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత**



**మానవపాడు, సెప్టెంబరు 11 (జనం సాక్షి)**
అలంపూర్ నియోజకవర్గంలో, విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏలు కోరారు. అలంపూర్ నియోజకవర్గానికి చెందిన విఆర్ఎలు గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడుని మర్యాదపూర్వకంగా కలిసి, విఆర్ఎల స్థానంలో వారి వారసులకు తక్షణం ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం 2020లో అసెంబ్లీలో వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి, దీర్ఘకాలిక సమ్మెల తరవాత జీఓ నెం.81, 85లు విడుదల చేసినప్పటికీ, ఇప్పటికీ ఆ హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్ఎల్లో 16,758 మంది మాత్రమే సర్దుబాటు కాని, మిగతా 3,797 మంది వారసులు రెండు సంవత్సరాలుగా నిరీక్షణలో ఉన్నారన్నారు.ఆలస్యాలు, అనిశ్చితి కారణంగా విఆర్ఏ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు, అప్పుల బారిన పడుతున్నాయని, ఇప్పటివరకు 340 మంది విఆర్ఎలు మరణించగా అనేక కుటుంబాలు కష్టాల్లో కూరుకుపోయాయని వారు గుర్తుచేశారు. తండ్రుల స్థానంలో వారసులను నియమించడం ద్వారా ప్రభుత్వానికి పెద్ద భారమూ లేకుండా, చదువుకున్న యువత రెవెన్యూ శాఖ పనితీరును మెరుగుపరుస్తారని వీఆర్ఏలు తెలిపారు. వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే విజయుడు.. వీఆర్ఏల సమస్యలను తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

## పీజీ ఫలితాలలో గట్టు విద్యార్థికి 11వ ర్యాంకు



**గట్టు, సెప్టెంబర్ 11(జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల్ జిల్లా గట్టు మండలం బోయల గూడెం గ్రామానికి చెందిన శ్రీమతి భీమేశ్వరి, శ్రీ తిమ్మప్ప గార్ల కుమారుడు వీరేష్.. సీపీ గెట్-2025 పీజీ ఎంట్రన్స్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో అర్కియాలజీ పదకొండవ ర్యాంక్ సాధించడం జరిగింది. ఎం.ఏ.ఎల్.డి కళాశాలలో డిగ్రీ పూర్తి చేసారు. వీరేష్ ఉస్మానియా యూనివర్సిటీలో ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబం సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

## మృతురాలి కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థికసాయం

**ఊర్కొండ సెప్టెంబర్ 11, (జనం సాక్షి)**
మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన పోలె భవాని అనుమానాస్పదంగా మృతి చెందారు. విషయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయుబ్ భాష ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000/- అందజేశారు. మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయూబ్ పాషా, ఊర్కొండపేట దేవస్థానం కమిటీ డైరెక్టర్ వెంకటయ్య, నాయకులు రొడ్డ బంగారు, వెంకటయ్య, శేఖర్ పాల్గొన్నారు.

# మండల కేంద్రాల్లోస్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలి



**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేర నల్లారెడ్డి**

**మల్దకల్ సెప్టెంబర్11 (జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ మల్దకల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సేవ పక్షం 2025" కార్యక్రమానికి సంబంధించిన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేర నల్లారెడ్డి హాజరై సేవా పక్షం కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమాల ద్వారా సేవా భావంతో దేశాభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ దామనాగరాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మన్న, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప దామా వెంకటేశు ,జంగం రాజశేఖర్,దర్శిల్లి,వాసిరెడ్డి, విజయ్ గౌడు,రఘుశివప్రసాద్, శివకుమార్ గౌడ్,నర్సింలు గౌడ్,ఈరన్న గౌడ,రామకృష్ణ, తిరుమలేష్,జయన్న, బలరాంశేషు,శివకేశవ సత్యన్న,కమ్మరి దుబ్బన్న, బెల్లంరవి,కమ్మరి తిమ్మప్ప, నరసింహులు వెంకటన్న లాజర్ చంద్రన్న నడ్డి తిమ్మన్న నడ్డి మల్దకల్ తుప్పల మల్దకల్ ఎర్నాకు నర్సింహులు తెలుగు సంజీవులు ,పి తిరుమలేశు,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు సన్మానం

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :**
గురుపూజ వేడుకలు సందర్భంగా గురువారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో భాష్యం విద్యా కేతన్ లో విద్యార్థులు ఘనంగా గురువులకు పూలమాలతో శాలువలతో సన్మానించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ జిల్ మల్ జోన్,వైస్ ఎంపీపీ రాధ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ



**కౌడిపల్లి సెప్టెంబర్ 11, (జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామంలో సోవ ఎవారం కలకలం రేపింది. ముట్రాజుపల్లి కి చెందిన ఆకుల శ్రీనివాస్, తల్లి ఆరు నెలల క్రితం చనిపోవడంతో నెల మాసికానికి ఏర్పాట్లు చేసుకున్నారు. పిండి వంటల తయారీ ఇతరత్ర వస్తువులు తయారు చేయు అవసర నిమిత్తం వంటగదిలో పొయ్యికి ఒక సిలిండర్ అమర్చగా అదనంగా మరొకటి హాల్లో పెట్టారు. కుటుంబ సభ్యులు బంధువులతో కలిపి సోమవారం దాదాపు ఇంట్లో 20 మంది వరకు ఉన్నారు హాల్లో ఉంచిన సిలిండర్ నుంచి గ్యాస్ లీకేజీ అవుతున్నట్లు గుర్తించిన శ్రీనివాస్ అందర్నీ అప్రమతం చేసి బయటకు తీసుకొచ్చిరు ఆ వెంటనే పెద్ద శబ్దంతో సిలిండర్ పేలింది ఇంటి స్లాబ్ పైకి ఎగిరి యథా స్థానంలో పడింది స్లాబ్ స్లాబ్ పెచ్చులు నేలపై చెల్లాచెదురుగా పడ్డాయి. దుస్తులు, ధాన్యం ఇతర సామాన్లు ధ్వంసం వస్తువులు చాలావరకు కాలిపోయయి అప్రమతం కాకుంటే భారీ నష్టం జరిగి ఉండేదని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొని గురువారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్,తో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి ధ్వంసం అయిన ఇల్లును సామాగ్రిని పరిశీలించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు చరవాణి లో జిల్లా కలెక్టర్‌తో, హెచ్‌పి గ్యాస్ సంబంధిత అధికారి మధుసూదన్ తో మాట్లాడి నష్టపరిహారం తొందరగా చెల్లించాలని సంభాషించారు. కుటుం బానికి 5000/- ఐదువేల రూపాయలు తక్షణసాయంగా బాధిత యాజమానికి అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, బిజెపి కౌడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల నియామకం

**- తహసిల్దార్ సమక్షంలో విధుల్లో చేరిన 15 మంది జీపీఓలు**



**న్యాల్ కల్, సెప్టెంబర్11, (జనం సాక్షి) :**
జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు న్యాల్ కల్ మండలానికి15 మంది గ్రామ పాలన అధికారులు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ప్రభు సమక్షంలో 15 గురు "గ్రామ పాలన అధికారులు"..(జిపిఓ)లు విధుల్లో చేరారు. గతంలో నిర్వహించిన వీఆర్ఏలు పదోన్నతి పై రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో.. వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ సహాయకులుగా విధులు నిర్వహించారు. తాజాగా ప్రభుత్వం జూనియర్ సహాయకులను "గ్రామ పాలన అధికారులు" (జీపీఓ)గా పదోన్నతి కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు గ్రామాల వారిగా.. గ్రామ పాలన అధికారుల జాబితాను విడుదల చేశారు. మండల కేంద్రమైన న్యాల్ కల్ గ్రామ పాలన అధికారిగా.. సాయిలు, మిర్జాపూర్ (ఎన్) - ప్రకాష్, మిర్జాపూర్ (బి) - అశోక్, ఇబ్రహీంపూర్ - మమ్మద్ ఘపూర్, చీకూర్తి - చాకలి గణపతి, చాల్కి - పట్లోళ్ల గోరక్ రావ్, హద్నూర్ - సరస్వతి, రత్నాపూర్ - నహీం, రేజింతల్ - అశోక్, మెటల్ కుంట - బి.గోపాల్, మామిడిగి - జే.రాములు, గుంజేటి - సుజాత, డప్పూర్ - అబ్దుల్ మాలిక్, హుస్సెల్లి - బీరప్ప, కల్ బేమల్ గ్రామానికి విష్ణులు పాలన అధికారులుగా నియమితులయ్యారు.



## గురుకుల పాఠశాల భవనం నిర్మించాలి

**లింగంపల్లిలో కూలిన ప్రదేశాన్ని ఎమ్మార్పీస్ బృందం పరిశీలన**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**
మునిపల్లి మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు చితిలా వస్తా భవనంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైస గళ్ళ బుచ్చేంద్ర మాదిగ అన్నారు. గురువారం ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలంలోని లింగంపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల డార్మెంటరీ భవనం కూలడంతో ఎమ్మార్పీఎస్ బృందం పరిశీలించి ంది. ఈ సందర్భంగా మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ లింగంపల్లి గురుకుల పాఠశాల భవనం చితిలావస్థకు చేరుకున్న విషయం తెలిసి కూడా అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేశారన్నారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో శిథిలావస్థకు చేరుకున్న తెలంగాణ గురుకుల పాఠశాలల లిస్ట్ తీసుకొని విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. భారీ వర్షాలు పడుతున్నదున విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమడడం సరైంది కాదని ఆయన అన్నారు. గాయపడిన విద్యార్థులకు సరైన చికిత్స అందించి చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదన్నారు. మంత్రి నియోజకవర్గం లోనే ఈ పరిస్థితులు ఉంటే జిల్లాలో మిగతా నియోజకవర్గాల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బాపనపల్లి రవి మాదిగ, విజయ్ ప్రసాద్ మాదిగ మునిపల్లి మండల కన్వీనర్ జంగం నవీన్ మాదిగ, రాజేందర్ మాదిగ ,రాజు మాదిగ, ప్రవీణ్ మాదిగ , మనోజ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బైరాన్ పల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలు

**- అమరవీరులకు నివాళులర్పించనున్న సీపీఐ నాయకులు**

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**




**చేర్యాల/మద్దూరు సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :**
తెలంగాణ సాయుధ పోరాట 77వ వార్షికోత్సవాలలో భాగంగా నేడు శుక్రవారం ఉదయం 11 గంటలకు ఉమ్మడి మద్దూరు మండలంలోని వీర బైరాన్ పల్లిలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించనున్నట్లు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్, జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనుకుంట్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు హాజరుకానున్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తుపాకీ తూటాలకు అమరులైన అమరవీరులకు స్తూపం, బురుజు వద్ద ఘనంగా నివాళులర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## 13న కేటీఆర్ సభ

**- విజయవంతం చేయండి : బీఆర్ఎస్**

**మల్దకల్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ నెల 13న గద్వాలలో జరిగేకేటీఆర్ సభను విజయవంతం చేసి కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకిచేరనున్నారు. ఈ సందర్భంగా గురువారం స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్, గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంత్ నాయుడుమల్దకల్ మండలం బిజ్వారం,అమరవాయి, మల్దకల్ గ్రామాలకు వెళ్లి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్లు వెంకటేష్,గోకారి,మెకానిక్ గోవిందు,ఆశన్న,ముఖ్య కాంగ్రెస్ నాయకులను బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో పార్టీలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమరవాయి కృష్ణారెడ్డి,బీచుపల్లి, రాజారెడ్డి,డి.శేఖర్ నాయుడు,శ్రీ రాములు,వెంకటేష్ నాయుడు,రామకృష్ణ ముదిరాజు,వీరేష్ గౌడ్,రజిని బాబు,చిన్న యాదవ్,నర్సింహులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్‌లను ఆవిష్కరించినతహసీల్దార్



**మల్దకల్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం ఇంచార్జి తహసిల్దార్ ఝాన్సీ రాణిచేతుల మీదుగా ఈనెల 19, 20, 21 న హైదరాబాదులో ఓం కన్వెన్షన్ నర్సింగ్లో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల ఫోటో వీడియోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు రంగన్న,సీనియర్ ఫోటో గ్రాఫర్లులక్ష్మణ్,కృష్ణ గౌడ్, తిరుమల్, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన..

**జడ్చర్ల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కల్వకుర్తి రోడ్డులో గల వంద పడకల ఆస్పత్రి వద్ద నీటి ట్యాంక్ నిర్మాణానికి మిషన్ భగీరథ అధికారులు స్థల పరిశీలన చేశారు. జడ్చర్ల వంద పడకల ఆసుపత్రికి ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా సరిపోవడం లేదని కౌన్సిలర్ సతీష్ అభ్యర్ధన మేరకు ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 19 లక్షల వ్యయంతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో సోమవారం మిషన్ భగీరథ ఎస్.ఈ జగన్మోహన్, ఈఈ శ్రీనివాసులు, ఏ.ఈ మొగిలాల్ లు కౌన్సిలర్ సతీష్ తో కలిసి సిగ్నల్ గడ్డ పైగల ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరా చేయుటకు పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి సమీపంలో ట్యాంక్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి కాంట్రాక్టర్ కు చూపించారు. ఆస్పత్రి ప్రాంగణంలో ట్యాంక్ నిర్మాణానికి త్వరగా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వాటర్ ఫిట్టర్ యాదయ్య, వాటర్ మెన్ వెంకటయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా, కరెంటు తక్షణమే అందించాలి

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- రైతుల పక్షాన ధర్నా



**కౌడిపల్లి సెప్టెంబర్ 11, (జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట రోడ్డుపై రైతుల పక్షాన ధర్నా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కార్యకర్తలతో కలిసి భారీ ధర్నా నిర్వహించినారు. ఈ సందర్భంగా సునితా లక్ష్మారెడ్డి, ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మేము చేస్తున్న పనులకు అన్ని మేమే చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ తిరుగుతున్న నాయకులకు రైతుల తిప్పలు కనబడతలేవా, యూరియా సమస్య కనబడటం లేదా 24 గంటల కరెంటు ఇస్తామని చెప్పి 48 గంటలు ఇస్తామని ఓ ఎమ్మెల్యే హామీలు ఇచ్చి కనీసం 12 గంటలైనా కరెంటు ఇవ్వడం లేదని అన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ నల్లాల నీళ్ళు పూర్తిగా బంద్ అయినాయి, కలెక్టర్ నిధులు ఇవ్వడం లేదు అని ఘాటుగా విమర్శించారు. మండల పార్టీ అధ్యక్షుడు రామగౌడ్, మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు , మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, మాజీ సి డి సి చైర్మన్ దుర్గారెడ్డి, బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సందీప్ కుమార్, కౌడిపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు బిస పురుషోత్తం, పోల నవీన్, కవిత అమర్ సింగ్, కుద్బుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

## బీరంగూడ ఆలయం హుండీ లెక్కింపు

- రూ.10,25,254 ఆదాయం



**అమీన్పూర్, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. హుండీ లెక్కింపు జిల్లా దేవాదా య శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు సమక్షంలో నిర్వహించారు. 193 రోజుల తర్వాత ఆలయంలో జరిగిన హుండీ లెక్కింపులో రూ.10,25,254 ఆదా యం వచ్చిందని ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్, ఈఓ శశిధర్ లు తెలిపారు. హుండీ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు పెడతామని వారు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పి స్తున్నామని తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు దండు రమేష్, మహేష్ కుమార్, ఎల్లయ్య, మల్లేష్, దీపక్ గౌడ్, దేవదాయ అధికారులు, సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు నరేష్‌కు సన్మానం



**చేర్యాల సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని కాశగుడిసెల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నరేష్ కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంతో గురువారం స్థానిక మాజీ సర్పంచ్ షేక్ సమీర్, గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రావణ్, ఉపాధ్యాయురాలు భవాని, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, గ్రామస్తులు స్థానికులు షేక్ కమాల్, షేక్ దావూద్, షేక్ హుస్సేన్, జంషీద్, రహీమ్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## గొయ్యిలోకి దూసుకుపోయి పల్టీ కొట్టిన కారు

- తల్లి కుమారుడికి తప్పిన పెను ప్రమాదం

**న్యాల్ కల్, సెప్టెంబర్ 11, (జనం సాక్షి) :**
అతివేగంతో ఓ కారు అదుపుతప్పి గొయ్యిలోకి దూసుకుపోయి, తల్లి, కుమారుడికి త్రుటిలో ప్రాణాపాయం తప్పిన సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ లో చోటు చేసుకుంది. ఘటనాస్థలిలో బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్ కల్ మండలం, మామిడిగి గ్రామానికి చెందిన బిపాషా (45) కుమారుడు మొహమ్మద్ అమీర్ (23), కుటుంబ సభ్యులతో కలిసి కొంతకాలంగా.. హైదరాబాదులోని జగద్గీర్ గుట్టలో స్థిరపడ్డారు. గురువారం న్యాల్ కల్ మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో అమీర్ బంధువుల కుటుంబంలో మృతి చెందడంతో అంత్యక్రియల్లో హాజరయ్యేందుకు బయలుదేరారు. ఉదయం హైదరాబాద్ నుండి న్యాల్ కల్ మీదుగా ఇబ్రహీంపూర్ గ్రామానికి వెళుతుండగా.. ముంగి - న్యాల్ కల్ రోడ్డు, మిర్జాపూర్ (ఎన్) రోడ్డు కూడలి వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. వాహనాన్ని నడుపుతున్న యువకుడు మమ్మద్ అమీర్ (23) అతివేగంతో వెళుతుండగా వాహనం అదుపుతప్పి సమీపంలోని పత్తి పంటలోకి దూసుకుపోయి ఓ లోతట్టు ప్రాంతంలో పల్టీలు కొట్టింది. కారులో ఉన్న ఇద్దరికీ త్రుటిలో ప్రణాపాయం తప్పడంతో బాధితులతో పాటు కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు దర్యాప్తులో ఉంది.



## ఓటర్ లిస్ట్‌ను పరిశీలించిన ఆంక్షారెడ్డి



**తూప్రాన్, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**
ఓటర్ లిస్టులో చనిపోయిన వారినికి మళ్లీ ఓటర్ లిస్టు లిస్టులో చేర్చారని చనిపోయిన వారిని తొలగించాలని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్ష రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం యావాపూర్ పరిధిలో ఓటర్ లిస్టును కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆంక్షా రెడ్డి ఇంటింటికి తిరిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల నాయకులు జింక మల్లేష్, ఎంజాల స్వామి, వీరి మిత్రబృందం ఇందులో ఉన్నారు, ప్రస్తుతం ఉన్న ఓటర్ లిస్టును తీసుకొని ఇంట్లో ఎన్ని ఓట్లు ఉన్నాయో కుటుంబ సభ్యులను అడిగి వివరాలు సేకరించారు వివరాలు సేకరించారు. ప్రస్తుత ఓటర్ లిస్ట్‌ను పరిశీలించగా 8 ఓట్లు డబుల్ ఉండగా, గతంలో చనిపోయిన వారి 33 ఓట్లు ఉండడాన్ని గమనించారు. ముఖ్యంగా బీహార్ రాష్ట్రంలో ఓట్ల చోరీ జరగడంతో తెలంగాణ రాష్ట్రంలో ముందే అప్రమత్తమైన కాంగ్రెస్ నాయకులు దీని దృష్ట్యా ఓటర్ లిస్ట్ లోని అవకతవకలను పరిశీలించడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే క్రమంలో ఓటర్ లిస్టును తిరిగి పరిశీలిస్తామన్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు సిహెచ్. రామస్వామి, ఎంజాల కుమార్, ఎంజాల బిక్షపతి, వెంకట్ యాదవ్, పావురాల బాలకృష్ణ, ఎరుకల నరసింహులు, నర్సింగరావు, ఎంజాల రాజు, శ్రీహరి లు ఉన్నారు.

## నూతన ఆర్డీవో పాండును కలిసిన సురేందర్ గౌడ్



**సంగారెడ్డి, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** సంగారెడ్డి నూతన ఇంచార్జ్ ఆర్డిఓగా బాధ్యతలు చేపట్టిన ఆర్. పాండును సంగారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సురేందర్ గౌడ్, ఆర్. మధు గౌడ్‌లు ఆర్డీవో కార్యాలయంలో కలిశారు.

## హైదరాబాదులో టీవైజెఎఫ్ యూనియన్ సమావేశం

తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో మెదక్ జిల్లాకు స్థానం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు

టీవైజెఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్గా అల్లైపేట సత్యనారాయణ

**కౌడిపల్లి సెప్టెంబర్11,(జనంసాక్షి) :**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన అల్మాయి పేట సత్య నారాయణ, అనే సీనియర్ జర్నలిస్టుకు రాష్ట్ర టీ వై జె ఎఫ్ ఎగ్జిక్యూ టివ్ మెంబర్‌గా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, టీ వై జె ఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నాగరాజు చారి, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేసారు. సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకాన్ని ఉంచి పదవి ఇచ్చినందున రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావుకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను స్థానిక,జిల్లా సభ్యులతో కలిసి కట్టుగా ముందుకు వెళ్లామని అన్నారు. మెదక్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్ గౌడ్, తో పాటు అన్ని జిల్లాల టీవైజెఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



## మాల ధారణ దైవ భక్తికి నిదర్శనం



- భక్తిశ్రద్ధలతో అర్ధమండలి దీక్షలు

**నిజాంపేట్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**
మాల ధారణ దైవభక్తికి నిదర్శనంగా నిలుస్తుందని కొండాపూర్ పీఠాధిపతి తెలిపారు. గురువారం నిజాంపేట మండలంలోనిబాల్యంచెల్క తండ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ విశ్వ పాలిని జ్వాలాముఖి భవాని శ్రీ సేవాలాల్ మహారాజ్ మహా మందిరంలో భక్తి శ్రద్ధలతో అర్ధమండలి దీక్షలు కొండాపూర్ పీఠాధిపతి సంఘం మహారాజ్ చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా 51 మాల ధారణ చేపట్టారు. పీఠాధిపతి మాట్లాడుతూ అమ్మవారి దీక్షలు చేపట్టిన ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో భక్తి భావనతో ఉండాలని ఆయన అన్నారు. దేవిదాస్ మహారాజ్ మాట్లాడుతూ మాల ధారణ వేసుకున్న భక్తులకు భక్తి మార్గంలో ఉండడం ముఖ్యమనారు. ఆలయ ధర్మకర్త మండలి మూడు లలితా కిషన్ మాట్లాడుతూ చిన్నరి బాలికలకు 9 మందికి దుస్తులు పంపిణీ చేసి వారికి పూలమాలలతో అమ్మవారి రూపంలో ఉన్నట్టు తొమ్మిది పేర్లు లతో పాలాభిషేకం చేయించి వారిని దర్శించుకు న్నారు. అలానే అమ్మవారికి పాలాభిషేకం తీర్థ ప్రసాదాలు బోర్ బండార్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మనోజ్ శర్మ పాల్గొన్నారు.

క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం

# జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహకారం

**- జిల్లా కలెక్టర్ సంతోష్**




**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో తెలంగాణ క్రైస్తవ మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ప్రత్యేకంగా స్మశాన వాటికకు భూకేటాయింపు,చర్చిల నిర్మాణపు అనుమతులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, క్రైస్తవ మైనార్టీలకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ, తదితర అంశాలపై పాస్టర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రైస్తవ మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రైస్తవుల అత్యధిక జనాభా ఉన్న గ్రామాల జాబితా ఆధారంగా, ప్రభుత్వ స్థలాలలో స్మశాన వాటికలను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మ్యారేజ్ లైసెన్సులు జారీకి వచ్చిన దరఖాస్తులను జిల్లా యంత్రాం గం ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. నిబంధనల ప్రకారం బిసి-సి కుల ధ్రువీకరణ పత్రాలను విచారణ జరిపి అందించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హాల్ లను ఎంపీ,ఎమ్మెల్యే నిధులతో మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. చర్చిల రిజిస్ట్రేషన్ కొరకు విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కృష్ణానది వద్ద క్రైస్తవులకు ప్రత్యేక స్నానాల ఘట్టాన్ని ఏర్పాటుకు పరిశీలించడం జరుగుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ నిబంధనల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించడం హర్షనీయమన్నారు. క్రైస్తవుల ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుషిత, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది ప్రజల హృదయ స్పందన హిందీ భాష

**ఎంఈఓ మంజుల దేవి**



**జడ్చర్ల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** భారతదేశంలో కోట్లాది ప్రజల హృదయ స్పందన హిందీ భాష అని ఎంఈఓ మంజులా దేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దినోత్స వాన్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో హిందీ ప్రాముఖ్యత అనే అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. మండల విద్యా అధికారి మంజుల దేవి జడ్చర్ల, మిడ్జిల్ మండలాల హిందీ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించారు. మండల విద్యాధికారి మంజులా దేవి మాట్లాడుతూ హిందీ భాష దేశాన్ని ఏకతాటిపై నిలబెట్టే శక్తి కలిగిన భాష అని, దేశంలోని ప్రతి రాష్ట్రానికీ హిందీ ఒక వంతెనలాగా పనిచేస్తోందని అభిప్రాయపడ్డారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో హిందీ భాష ప్రతిష్ఠ రోజురోజుకు పెరుగుతోందని, విద్యార్థులు హిందీ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్‌లో అనేక అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని వారు తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా వారి కృషిని గుర్తించడం ఒక మంచి పంథా అని పేర్కొన్నారు. హిందీ బోధనలో ఉపాధ్యాయులు చూపుతున్న అంకితభావం విద్యార్థు లకు మార్గదర్శకమని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి జిల్లా జిహెచ్ఎంల అధ్యక్షులు అనంతప్ప, స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాహేర్, ఎస్ఎల్టిఎ అధ్యక్షులు సురేంద్రనాథ్, ఆర్.యు.పి.పి అధ్యక్షులు శ్రీనివాసులు, హనుమాన్ సింగ్, అబ్దుల్లా బసవయ్య, రాఘవేందర్ మంజుల, అనురాధ, 2 మండలాల హిందీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :**మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరం లోని శిల్పారామం లో మహబూబ్ నగర్ కార్పోరేషన్ లో పనిచేస్తున్న 400 మంది పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లు మరియు యూనిఫాం లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మీరంతా కష్టపడి పనిచ ేస్తున్నందుకే మహబూబ్ నగర్ పరిశుభ్రంగా ఉందన్నారు. గతంలో మహబూబ్ నగర్ ము న్సిపాలిటీగా ఉండేదని, ఇప్పుడు కార్పోరేషన్ గా అభివృద్ధి చెందిందని మనందరిపైన బాధ్యత మరింత పెరిగిందన్నారు. మీ సమ స్యలను పరిష్కరిస్తామని, మీ అందరికి కూడా ఆరోగ్య బీమా గురించి అధికారులతో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకుంటా మన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మీరు పట్టణంలోని ప్రతి కాలనీలను శుభ్రం చేయడం వల్లనే మహ బూబ్ నగర్ నగరం అంతాకూడా పరిశుభ్రం గా ఉందన్నారు. నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్య దర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంట వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలి

**- వ్యవసాయ శాఖ ఏవో సారిక**



**రాయికోడు, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** మండలంలోని రైతులు తమ పొలాలలో వేసిన పంటల వివరాలను తమ గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు తెలిపి వాటిని ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్లైన్‌లో నమోదు చేసుకోవడం ద్వారా సీసీఐలో అమ్మడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వుంటుందని మండల వ్యవసాయ అధికారి సారిక తెలిపారు ఈనెల 30వ తేదీ వరకు రైతులు తమ పట్టా పాస్ బుక్ ను తీసుకుని ఆయా క్లస్టర్‌ల ఏఈఓలను కలవాలని ఓ ప్రకటన లో తెలిపారు.

# కురుమ సంఘం అధ్యక్షుడిగా శివలింగ్ నర్సింలు



**సదాశివపేట సెప్టెంబర్ 11(జనం సాక్షి)**
సదాశివాపేట మండల కురుమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు బూరుగడ్డ నగేష్ లు పాల్గొని నూతనంగా ఎన్నుకోబడ్డ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సదాశివపేట మండలం కురుమ సంఘం అధ్యక్షుడిగా శివలింగ్ నర్సింలు, ప్రధాన కార్యదర్శి రవి ,మండల యువత అధ్యక్షుడిగా సురేష్,సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శివలింగ్ నర్సింలు మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన వారి సన్మానించారు. కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ కురుమ కుల సంఘం సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి తోడ్పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడెం మల్లయ్య, డాక్టర్ శ్రీహరి, సాయికుమార్, కొత్త గొల్ల చంద్రశేఖర్, మోహన్, సత్య నారాయణ, పెద్ద గొల్ల నాగేష్, సోమశేఖర్, గడ్డమీద సత్యనారాయణ,కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**చేర్యాల సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** మండల పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమ్మగడ్డ చేర్యాలలో నిర్వహిస్తున్న తెలుగు పాఠశాల సముదాయ సమావేశంలో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా మండల విద్యాశాఖచే గుర్తింపుపొందిన ఆముదాల నవీన్ కుమార్, ఎం.శ్రీనివాస్ లను, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి. సురేశ్ కుమార్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేశ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులది కీలకమైన బాధ్యత అని, బాగా పనిచేసేవారు ఎక్కడైనా గుర్తింపు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ, రామచంద్రమూర్తి, శ్రీనివాస్, రఘుపతి, కరుణాకర్, కనకలింగం, ఉప్పలయ్య, రజిత,శారద,కవిత తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు నిరంతరాయంగా వర్షాలు

**- జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**




**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాలో బుధవారము రాత్రి నుండి వర్షాలు కురుస్తున్నాయని అలాగే రాబోయే రెండు రోజులు నిరంతరాయంగావర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందని, ప్రజలు కూడా గ్రామా,పట్టణాలలో పాత ఇండ్లలో, గుడిశలలో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ప్రజలకు సూచించారు. నిరంతరాయంగా కురిసే వర్షాల వల్ల, ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్- 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 70306 నెంబర్లకు సమాచారం అందించినచో తక్షణ సహాయక రక్షణ చర్యలు పోలీస్ అధికారులు చేపడతారని జిల్లా ఎస్పీ తెలిపారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ్ పేట్ వారి ఆధ్వర్యంలో గురువారం మక్తల్ మాగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ బట్టడ్ మాట్లాడుతూ జిల్లాలోని 10ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువు కునే 5000మంది విద్యార్థులకు 19000వేల నోట్ బుక్స్ ను అందించామని అన్నారు.భా వితరాలకు మార్గ దర్శకులు విద్యార్థులని కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరి పేట జిల్లాతోపాటు జన్మనిచ్చిన తల్లి దండ్రులకు పేరు ప్రఖ్యా తులను తేవాలని అన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ కోశాధికారి రాధ సదానంద్ చారి ఆత్మ రాం ఏడికె బీం చందర్ గౌడ్ కృష్ణ మూర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## జలమయమైన పాఠశాల స్వంత ఖర్చులతో బాగు చేయించిన హెచ్ఎం, సుధాకర్ గౌడ్



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 11(జనం సాక్షి) :**
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో హైస్కూల్ నందు మొత్తం నీటితో జలమయమైనది.గురువారము ఉదయం కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు తగ్గుదలగల ప్రదేశాలు జలమయమై కాలనీవాసులకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అంతేగాక ఈ మధ్యనే వేసిన సిసి రోడ్లు ఎత్తు కావడం వల్ల రోడ్డుపై పారుతున్న నీరు పాఠశాల కాంపౌండ్‌లోకి రావడం జరిగింది. డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేని కారణంగా ఎక్కడి నీరంతా మొత్తం పాఠశాల ఆవరణలోకి రావడం వల్ల మోకాటి లోతు పైగా నీరు రావడం వల్ల పాఠశాలకు విద్యార్థులకు ఇబ్బందికరంగా ఏర్పడింది. అది చూసి తక్షణమే స్పందించిన గ్రామ టిడిపి నాయకులు, సామాజిక కార్యకర్త సుధాకర్ గౌడ్, హెచ్ ఎం హనుమంతు ఉపాధ్యాయ బృందం ఉప సర్పంచ్ మహేష్ నాయుడు యువకులంత కలసి అప్రమత్తమై జేసిబితో పూడిక తీసి డ్రైనేజీలకి కలపడం ద్వారా నీరు బయటకు పోవడం జరిగింది.ఎప్పటి నుంచో గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక చాలా ఇబ్బందిగా గురు కావాల్సి వచ్చింది. కావున ప్రభుత్వం స్పందించి డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరిచి విద్యార్థులు విద్యను అభ్యసించడానికి సహకరించగలరని గ్రామస్తులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## మండలానికి 8 మంది జిపిఓలు రాక

**మల్దకల్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి)**
మల్దకల్ మండలానికి8 మంది రెవెన్యూ శాఖలో ఎంపికైన గ్రామ పాలన అధికారులు రానున్నారు. తాటికుంటకు మహాభాష, ఎల్కూరుకు పరశురాముడు, మల్దకల్ కు రఘుపతి,కుర్తి రావులచెరువుకు లక్ష్మన్న, మద్దెలబండకు శివశంకర్, బిజ్వారం తెలుగు రంగన్న, పాల్వాయి కు యాదగిరి, ఉలిగేపల్లెకు గజేంద్ర గౌడ్ నియామకం జరిగినట్లు అధికారులు తెలిపారు. వీరు శుక్రవారం మల్దకల్ మండలానికి వచ్చి రిపోర్టు అందజేసినట్లు తెలుస్తుంది.

# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు మహర్దశ




**జడ్చర్ల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడాన్ని పురస్క రించుకొని మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ ప్రారంభ సమావేశాల సందర్భంగా గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి తెలంగాణ వ్యా యామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ధూమర్ల నిరంజన్ హాజరై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు మహర్దశ రానుందని, అందుకు నిదర్శనం వ్యాయామ విద్య ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశమేనని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల ద్వార కాలానుగుణంగా మారుతున్న క్రీడా నైపుణ్యాలు, నియమ నిబంధనలు,శిక్షణలో మార్పులు, మొదలగు అంశాలను కూలంకషం గా చర్చించడానికి స్కూల్ కాంప్లెక్స్ లు మంచి వేదికలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభి వృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో నూతన క్రీడా పాలసీని తీసుకురావడం జరిగిందన్నారు. క్రీడా పాలసీ వల్ల నైపుణ్యం గల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు నగదు బహుమతులు, ఉద్యోగాలు రానున్నాయని, క్రీడలకు కోచ్ లను, స్టేడియాల మౌలిక సదుపాయాలు మెరుగుపడనున్నాయని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణకు అనుమతి నిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగిత రాణి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నికోలస్ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, కోఆర్డినేటర్ స్టాలిన్ బాబు, రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ పిడి, పిఈటి జిల్లా ప్రధాన కార్యదర్శి, అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, ఎస్జీఎఫ్ కార్యదర్శి శారద భాయ్, స్కూల్ కాంప్లెక్స్ డిఆర్పి వడ్డేన్న, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ హైమావతి




**సిద్దిపేట బ్యూరో,సెప్టెంబర్ 11 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురువారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి, వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్లడ్ క్యాంపును నిర్వహిస్తున్నాం అన్నారు. బ్లడ్ అందించిన విద్యార్థులతో మాట్లాడుతూ బ్లడ్ ఇవ్వడం ఆరోగ్యానికి చాలా మంచిదని అభినందించి పండ్లు, జ్యూస్ అందజేశారు. బ్లడ్ ఇచ్చాక డాక్టర్ చెప్పిన సూచనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం డోనర్ సర్టిఫికెట్ అందజేశారు. ల్యాబ్‌ను బాగా మెయింటెన్ చేస్తున్నారని కళాశాల యాజమాన్యంను అభినందించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కను నాటారు.ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని ఆరోగ్యకరమైన జీవితం గడపడానికి రోజు వ్యాయామం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత, వైస్ ప్రిన్సిపల్ అయోధ్య రెడ్డి, జిల్లా విద్యా ఆరోగ్య శాఖ అధికారి ధనరాజ్, డిగ్రీ కళాశాల సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తదితరులు ఉన్నారు.

## పిడుగు పడి మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలి

**- డాక్టర్ ప్రేమ్ కుమార్**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**
అయిజ మండలం బూంపురం గ్రామంలో పిడుగు పడి మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. పత్తి చేనులో పనిచేస్తు పిడుగుపడి మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని,తక్షణ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అతి పేదరికం అనుభవిస్తూ కూలీ చేసుకొని జీవిస్తున్న వారి జీవితాల్లో చీకటి అలుముకుంది అని వారిని ఆదుకోవడం ప్రభుత్వం తక్షణమే స్పందించవలసింది గా ప్రభుత్వం ను కోరారు. ఈ విషయం పై అడిషనల్ కలెక్టర్ తప్పకుండా బాధిత కుటుంబాలకు సహాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. కలెక్టర్ అత్యవసర నిధి కింద వారిని ఆదుకోవాలి అని కోరారు.

## మానవపాడుకు పర్మినెంట్ లైన్మెన్‌ను నియమించాలి

**మానవపాడు, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** మానవపాడు మండల కేంద్రంలో.. కరెంట్ లైన్మెన్ లేని కారణం గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ రఫీకి మానవపాడు ఇన్చార్జిగా.. మారుమునగాల గ్రామాలు రెండు ఉండటం వలన, మానవపాడు గ్రామంలో వి ద్యుత్ అంతరాయంలో ఓల్టేజ్ సమస్య గురించి మానవపాడు ఏఈ, అలంపూర్ ఏడిఈని గురు వారం కలిసి వినతిపత్రం అందజేశారు.



## సాదా బైనామాలకు కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులకు గుడ్ న్యూస్

**- ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి**



**శ్రీరంగాపూర్ ఆగస్టు 11 (జనం సాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం సాదాబైనామాల ద్వారా, కొనుగోలు చేసిన భూములను రెగ్యులరైజ్ చేయడానికి మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం జీ.ఓ. ఎం.ఎస్. నం.106ను విడుదల చేసింది. తెలంగాణ భూ భారతీ (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం-2025 (చట్టం నం.1 ఆఫ్ 2025)లోని సెక్షన్ 6(1) ప్రకారం, 2020 అక్టోబర్ 12 నుంచి నవంబర్ 10 వరకు స్వీకరించిన సాదాబైనామా దరఖాస్తులను పరిశీలి ంచి ప్రాసెస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చిన్న, సూక్ష్మ రైతులు వ్యవసాయ భూములపై 12 ఏళ్లకు పైగా కబ్జా చేసుకొని, 2024 జూన్ 2 లోపు ఆధార పత్రాలను కలిగి ఉన్నవారికి ఈ నిబంధనలు వర్తిస్తాయి. రిజిస్ట్రేషన్ చేయని లావాదేవీల ఆధారంగా భూమి హక్కులు చట్టబద్ధం అయ్యేలా చర్యలు చేపట్టనుంది.ఈ నిర్ణయంతో వేలాది మంది రైతులకు న్యాయం జరగనుందని, వారికి భూ హక్కుల పత్రాలు, పాసుబుక్స్ జారీ అయ్యే అవకాశం ఉందని రేవెన్యూ శాఖ అధికారులు తెలిపారు. ఈ నోటిఫికేషన్‌ను గెజిట్‌లో ప్రచురిస్తూ, జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే అమలు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.ఇట్టి అవకాశాన్ని రైతులు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న సాదా బైనామల కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి రైతులకు భూభారతి ద్వారా హక్కు పత్రాలను అందిస్తారని వనపర్తి ఎమ్మెల్యే తెలియజేశారు.

## హాజరు రిజిస్టర్‌లో సంతకాలు

# విధుల్లో లేని సిబ్బంది

**కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీలో కొల్చారం**
**పిహెచ్‌సిలో వెలుగు చూసిన ఘటన**
**ముగ్గురు సిబ్బందిని సస్పెన్షన్ చేసిన కలెక్టర్**
**భూభారతిలో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి**





**కొల్చారం (జనం సాక్షి) :** హాజరు రిజిస్టర్‌లో సం తకాలు పెట్టి విధులలో లేని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ, హెల్త్ సూపర్వైజర్, సీనియర్ అసిస్టెంట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాజరు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టి విధుల్లో లేని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మదన్ మోహన్, హెల్త్ సూపర్వైజర్ రిజ్వాన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్ లను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిఎంహెచ్వోను ఆదేశించారు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజువారి రోగుల వివరాలు పరిశీలించారు ఫార్మసీలో మందిలో కోరుత లేకుండా చూడాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారిపై నైనా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**భూభారతిలో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి:**

భూభారతి కార్యక్రమంలో భాగంగా మండలంలో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ కొల్చారం తహసిల్దార్‌ను శ్రీనివాసచారిని ఆదేశించారు. గురువారం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన భూపారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు భూభారతిలో వచ్చిన సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నియమించిన గ్రామ రెవెన్యూ అధికారులు ఎంతమంది మండలానికి అలర్ట్ అయ్యారు ఎంతమంది రిపోర్ట్ చేశారు అన్న వివరాలను తైసిల్దార్ను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసం గ్రామ రెవెన్యూ అధికారులను ప్రభుత్వం నియమిస్తుందన్నారు. వారి సేవలను వినియోగించుకొని భూభారతిలో వచ్చిన సమస్యలు సత్వారం పరిష్కారం అయ్యేలా చూడాలని తహసిల్దార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ పనులపై తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులు ప్రజలతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందేలా చూస్తా

**- కంటి చూపు కోల్పోయిన విద్యార్థికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం**
**- మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ రెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మల**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** కంటి చూపు కోల్పోయిన విద్యార్థికి మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సృష్టికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందేలా చూస్తానని విద్యార్థి కుటుంబ సభ్యుల కు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ రెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి భరోసా కల్పించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కిషన్ పవర్, శాంతాబాయి దంపతులు గత 15 సంవత్సరాల క్రితం సంగా రెడ్డి జిల్లా కంది గ్రామంలో నివాసం ఉంటున్నారు. వారి చిన్న కుమారుడికి కంటిచూపు నిమిత్తం జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డిలు రూ. 10 లక్షలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ కంటి చూపు కోల్పోతే ఎంత ఇబ్బంది ఉంటుందో తెలుసు మెరుగైన చికిత్స కోసం రూ. 10 లక్షలు ఆర్థిక సాయంగా అందజేస్తున్నామని వారు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి మెరుగైన వైద్య సేవలు అందేలా భవిష్యత్‌లో చూస్తానన్న జగ్గారెడ్డి తెలిపారు.

## నిమ్జ్ ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య

**ఝరాసంగం,సెప్టెంబర్11(జనం సాక్షి):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని ఝరాసంగం, నాల్కల్ మండలాలలో ఏర్పాటు చేయనున్న జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి (నిమ్జ్) ప్రాంతాన్ని గురువారం టీజీఐఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సందర్శించారు. భూ సేకరణకు సంబంధించి పలు అంశాలను చర్చించారు. ప్రాజెక్టు కింద ఉన్న భూములలో కోర్టు కేసులు, సేకరించిన భూములకు కంచ ఏర్పాటు చేయని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భూ వివాదాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించి పరిహారం చెల్లించాలన్నారు. కంపెనీలకు ఇప్పటికే కేటాయించిన భూములలో మౌలిక వసతుల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వారి వెంట అడిషనల్ కలెక్టర్ మాధురి, టీజీఐఐసి జోనల్ మేనేజర్, తదితరులు ఉన్నారు.



## రామాలయంలో 60 శ్రీగంధం మొక్కలు నాటిన ఆలయ ధర్మకర్త రమణాచారి

**నంగునూరు,సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామ శ్రీ సీతారామ స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం ఆలయ కమిటీ చైర్మన్ ఆలయ అభివృద్ధి ప్రదాత రాశ్ల బండ రమణాచారి తన స్వంత ఖర్చులతో 60 శ్రీగంధం మొక్కలు నాటడం జరిగింది వారు మాట్లాడుతూ ఆయుర్వేదంలో ఉపయోగించే ఔషధాల్లో శ్రీగంధం ఒకటి. శ్రీ గంధం మొక్కలలో ఎన్నో ఔషధ గుణాలు దాగి ఉండటం వల్ల ఈ మొక్కకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ మొక్కను సౌందర్య ఉత్పత్తులు, అగర్బత్తులు, వివిధ రకాల పర్ఫ్యూమ్ లలో ఎంతో విరివిగా ఉపయోగిస్తారు.గుడి ఆవరణలో శ్రీగంధం మొక్కలు నాటడం వలన పర్యావరణానికి మరియు ఆధ్యాత్మికతకు మేలు చేసే ఒక మంచి ఆలోచన కలుగుతుంది శ్రీగంధం (చందనం) చెట్లు ఎంతో విలువైన సుగంధాన్నిచ్చే వృక్షాలు అని అన్నారు. దుడిగం రాజేశం, జాప రామ చంద్ర రెడ్డి,ఎంఈఓ దేశి రెడ్డి,పుప్పాల నారాయణ పంతులు శ్యామ్ పాల్గొన్నారు

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



**నంగునూరు,సెప్టెంబర్ 11(జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆదేశాల మేరకు నంగునూర్ మండల తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ సరిత చేత "ఎక్స్పో" పోస్టర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20, 21 తేదీలలో "ఓం కన్వెన్షన్ హాల్" నార్సింగ్ హైదరాబాద్‌లో జరగబోయే భారీ స్థాయి ఫోటో ట్రేడ్ ఎక్సపో - 2025 విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఫోటోగ్రఫీ రంగం నిరంతరం అభివృద్ధి చెందుతూ, కొత్త సాంకేతికతలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముస్మీర్ పర్షరాములు సంఘం కోశాధికారి సందబోయిన రమేష్ బాలకిషన్ అఖిల్ రాకేష్ మండల ఆర్ఐలు లింగం,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు ప్రభుత్వం అన్యాయం

**- గతేడాది చేపపిల్లలకు ఎగనామం పెట్టి ఈసారి టెండర్ల పేరుతో కాలయాపన**
**- మండల ముదిరాజ్ నాయకులు గట్టు శ్రీనివాస్ ము దిరాజ్**

**నంగునూరు,సెప్టెంబర్ 11 (జనం సాక్షి) :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముది రాజ్లు మత్స్యకారులపై ప్రేమను వలకబోసిన సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ముదిరాజ్‌లను నిండా ముంచారని నంగునూర్ మండల పరిధిలోని ముదిరాజు కుల పెద్దలు కలిసి గురువారం నంగునూర్ మండలంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నుండి ఈరోజు వరకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి అన్యాయం చేస్తుంది చేపలు పడుతూ జీవనం సాగిస్తున్న బెస్త,ముదిరాజ్ కులస్తులకు చేప పిల్లలను పంపిణీ చెయ్యకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని 24 గ్రామాల సొసైటీలతో రావాల్సిన చాప పిల్లలు రెండు సంవత్సరాలు కావస్తున్న ఒక్క చాప పిల్లలు వేయడం లేదు అంటే ఈ ప్రభుత్వానికి ముదిరాజులపై చిన్నచూపు చూస్తుందని వారికి తగిన గుణపాఠం చెప్తామని, తక్షణమే టెండర్ రూపంలో కాకుండా సొసైటీలకే నేరుగా డబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు మోపిన రేవంత్రెడ్డి నేడు ముదిరాజ్ మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు ఇవ్వకుండా ఎగనామం పెడుతున్నాడన్నారు. చేపపిల్లల టెండర్ల ఆలస్యంలో అధికారులు, కాంగ్రెస్ నాయకుల హస్తం ఉంద న్నారు. జూన్ జూలైలో ఇవ్వాల్సిన చేపపిల్లలు ఇప్పటికీ ఇవ్వలేదని ఆరోపించారు. అప్పలయ చెరువు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్, పోతిరెడ్డి పరశురాములు, కొండిల్ల రాజు, కనకరాజు వేలదాస్ ఖాతా సంపత్ పాల్గొన్నారు.





## వరద నష్టంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నిరంతరం కురుస్తున్న వర్షాలకు జిల్లాలో రోడ్లు, భవనాలు, కల్వర్టు స్కూల్ భవనాలు, వసతి గృహాలు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు ఏమైనా నష్టం కలిగితే తాత్కాలిక మరమతులకు సంబందించిన ప్రతిపాదనలు సిద్ధం చేసుకో వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. వరద నష్టం పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం సాయంత్రం తన ఛాంబర్ లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులతో ఎఫ్ డీ ఆర్( ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్)పై సమీక్ష జరిపారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు తెగిన కుంటలు, చెరువులు, రోడ్ల మరమ్మతులకు సంబంధించి శాఖల వారీగా ఆయా మండలాల ఈఈ, డీఈలు, ఏఈలు తయారుచేసిన ప్రతిపాదనలు, నివేది కలు, అవసరమైన నిధులకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులను అడిగి ఆమె తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం అధికారులు తగిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, పిఆర్ ఈఈ హిర్యా నాయక్, ఆర్ అండ్ బి ఈఈ వెంకట రమణ, నీటిపారుదల శాఖ ఈ.ఈ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ ఏఈ మహేష్, డి ఈ, ఏఈలు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళుతున్న వారికి ఆత్మీయ వీడ్కోలు



**జడ్చర్ల, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డు అధికారులుగా పనిచేస్తున్న నర్సింహులు, కృష్ణయ్య, రామ్మోహన్ రావు, శివకుమార్ పదోన్నతిపై గ్రామ పాలన అధికారులుగా బదిలీపై వెళుతుండడంతో గురువారం కార్యాలయ సహా ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారికి శాలువా, పూలమాలతో సన్మానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు కుమ్మరి రాజు, ప్రశాంత్ రెడ్డి, మేనేజర్, నాయకులు నర్సింలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఎక్కుతూ జారిపడి వ్యక్తికి గాయాలు

**కృష్ణ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** కృష్ణ రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కుతూ జారిపడి ఒక వ్యక్తి గాయపడ్డాడు. రాయిచూర్ జిల్లా పరిధిలోని ఆశాపూర్ ఎక్స్ రోడ్డు నాగప్ప కట్ట కు చెందిన గౌలి లింగాయత్ లక్ష్మణ్ (59) కృష్ణకు వచ్చి తిరుగు ప్రయాణంలో రైలు ఎక్కుతూ జారిపడి గాయపడ్డాడు.అతనిని చికిత్స కోసం రాయచూర్ రిమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు రైల్వే కానిస్టేబుల్ మునిస్వామి తెలిపారు.



## 'వేడుక'ను ప్రారంభించిన జబర్దస్త్ ఫేమ్ వర్ష

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** సంగారెడ్డిలో జబర్దస్త్ ఫేమ్, సినీతార వర్ష సందడి చేశారు. సంగారెడ్డిలో వేడుక ఉమెన్స్ వేడుక డిజైనింగ్ స్టూడియోను ఆమె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఓల్ సెల్ ధరలకు, నాణ్యమైన చీరలు అందు బాటులో తేవడంలో ఉమెన్స్ వేడుక షాపూ ముం దుంటుందని అన్నారు. మహిళలకు రకాల చీరలు, అందుబాటులో ఉన్నాయని వర్ష తెలిపా రు. అన్ని రకాల మహిళల చీరలపై అతి తక్కువ ధరకే సామాన్యులకు వేడుక ఉమెన్స్ షాపింగ్ మాల్ అందిస్తుందన్నారు. వర్షిణిని చూసేందుకు అభి మానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రకాష్ హాజరయ్యారు. నిర్వాహకులు సౌమ్య ఉన్నారు.



### కార్యదర్శుల బదిలీల మాట సరే కానీ...

# రిలీవ్ సంగతేంటి....?

- కార్యదర్శుల బదిలీలతో.....రైతులకు తీరని యూరియా కష్టాలు
- బదిలీల ప్రక్రియ మాకు సంబంధం లేదంటున్న డిసిబి కార్యాలయం
- అర్హత లేని వారికి పదోన్నతులు ఏమిటని ప్రశ్నిస్తున్న రైతన్నలు
- బదిలీలపై వివరణ కోరగా పొంతన లేని సమాధానమిచ్చిన డిసిసిబి సీఈవో





**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 11 జనంసాక్షి**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొనసాగే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కార్యదర్శుల బదిలీల ప్రక్రియ, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా మారింది. హరి బరిగా కార్యదర్శుల బదిలీల ప్రక్రియను మొదలు పెట్టిన, కార్యరూపం దాల్చడంలో కార్యదర్శులు నసేమీరా అంటున్నారు. ఇదిలా ఉండగా అర్హత లేని వారికి కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించి పీఏసీఎస్ లకు పంపించారని, రైతుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకపక్క యూరియా అందక రైతులు తలలు బాదుకుంటుంటే మరోపక్క ,వీళ్ళు బదిలీలను చేపట్టడం విడ్డూరంగా ఉందని, ప్రజలు వాపోతున్నారు. రైతులు వరి సాగు మొదలు పెట్టి రెండు నెలలు దాటిన వారికి నేటి వరకు యూరియా అందక రోజుల తరబడి సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వ్యవసాయ పనులను సైతం పక్కనపెట్టి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. ఇది ఇలా ఉండగానే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కార్యదర్శులను బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు అప్రస్వామ్య బద్ధంగా ఉన్నాయని, కార్యదర్శులు హైకోర్టును ఆశ్రయించారు. ఆ బదిలీ ఉత్తర్వులను వారు తిరస్కరించారు. ఇక్కడ కొసమెరుపు ఏంటంటే కార్యదర్శిల బదిలీలు ఏ ఒక్క అధికారి దగ్గర సరైన సమాచారం లేకపోవడం విడ్డూరంగా ఉంది. ఉమ్మడి జిల్లాలో ఉన్నత బాధ్యతలో పనిచేస్తున్న కార్య నిర్వాహణాధికారిని, కార్యదర్శులకు బదిలీల ఉత్తర్వులు ఇచ్చారని, వారు రిలీవ్ కాకుంటే తదుపరి చర్య ఏమిటని అడగగా వారిని పోయి అడగాలని దురుసుగా సమాధానం ఇచ్చారు.అహంకార ధోరణితో సమాధానం ఇవ్వడం విడ్డూరంగా ఉందని, రైతులు విమర్శిస్తున్నారు. తన దగ్గర ఉన్న సమాచారాన్ని ఎల్లవేళలా అడిగిన వారికి చేరవేసేది పోయి మీరేంటన్నట్లు ప్రవర్తిస్తున్నారని, అధికారం ఉందని,ఇలా ప్రవర్తించడం సబబు కాదని ప్రజలు హితవు పలికారు. ఈ విషయంపై జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రమేష్ బాబు ను వివరణ కోరగా ఈ బదిలీల ప్రక్రియలో తమకు ఎలాంటి సమాచారం లేదని సమాధానం ఇచ్చారు. వనపర్తి డిసిసిబి బ్యాంకు మేనేజర్ సత్య ప్రకాష్ రెడ్డిని వివరణ కోరగా డిసిసిబి మహబూబ్నగర్ వారి ఉత్తర్వుల మేరకు బదిలీల పత్రాలను పిఏసీఎస్ లకు పంపానని, తెలియజేశారు. మిగతా సమాచారం తనకు తెలియదని ఈ విషయంపై ఉమ్మడి జిల్లా డిసిసిబి వారిని సంప్రదించాలని తెలియజేశారు. కార్యదర్శుల బదిలీలపై డిసిసిబీసీఈఓ పురుషోత్తం రావు ను ఫోన్ ద్వారా వివరణ కోరగా బదిలీల ఉత్తర్వులు జారీ చేశామని, రిలీవ్లకు సంబంధించిన సమాచారం లేదని, పొంతన లేని సమాధానం చెబుతూ దురుసుగా మాట్లాడారు.



## ఆశీర్వదించాలి సేవా చేయాలి

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



**పాపన్నపేట, సెప్టెంబర్ 11(జనంసాక్షి) :** భారత ప్రధాని నరేంద్ర మోదీని ప్రజలు ఆశీర్వదించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. గురువారం కొత్తపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సేవా పక్షం కార్యశాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లా దారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవాపక్షంలో భాగంగా స్వచ్ఛ భారత్ కై మొక్కలు నాటాలన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలని, రక్తదానం, పరిసరాల పరిశుభ్రత,తమ శక్తి మేర పేద ప్రజలకు సేవా చేయాలన్నారు. చిన్న గ్రామాలకు సోలార్ లైట్లు అందించామని, మిగతా గ్రామాలకు కూడా అందజేస్తామన్నారు. కొత్తపల్లి గ్రామంలో రెండు బోర్లు వేయిస్తామన్నారు. కోవిడ్ సమయంలో కరోనా వ్యాక్సిన్ ఇతర దేశాలకు అందించామ న్నారు. భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిం దన్నారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా,మండల అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,వడ్ల సంతోష్, నాయకులు గడ్డం శ్రీనివాస్,బైండ్ల సత్య నారాయణ, బికొండ రాములు,ఆకుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.